**Dr. Veerender Leading Psychologist & Counselor VIISTED LIBRARY ON 16.03.2021**









Library Orientation Programme 2021




**Former Registrar HIGH COURT TS**



**Telangana Granthalaya Parishat Chairman:Dr.Ayachitam Sridhar**



# విజ్ఞాన గని సిటి కళాశాల గ్రంథాలయం

• డా. రవి కుమార్

అదో వెయ్యి భావాల నిలయం, కోటి కళల వేదిక, నిత్య చైతన్య దీపిక, సర్వమతాల సమ్మేళన జ్ఞాన నిలయం, హైదరాబాద్ రాష్ట్రంలో విద్యార్థి కుసుమాలను ఈ జాతికి అందజేసిన మొట్ట మెదటి కళాశాల అదే ప్రభుత్వ సిటీ కళాశాల. తొలి, మలి తెలంగాణ ఉద్యమానికి, అనేక విద్యా ఉద్యమాలకు ప్రేరణగా, సాక్షీ భూతంగా తెలుగు భాషా ఉద్యమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తరువాత ఆయువు పట్టు ప్రభుత్వ సిటీ కళాశాల అని గర్వంగా చెప్పవచ్చు.

హైదరాబాద్ రాష్ట్ర రాజధాని నగర ప్రజలకు విద్యను అందించాలనే తపనతో ఆరవ ఆసఫ్ జాహి నిజాం మహబూబ్ అలీ ఖాన్ కాలంలో మొట్టమొదటి సిటీ పాఠశాలను 1865లో మదరసా దారుల్- ఉల్- ఉలూమ్‌ను స్థాపించారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని విద్య (సిటి పాఠశాల), వైద్య (ఉస్మానియా దవాఖానా), న్యాయ రంగాలలో (హైకోర్టు) ముందుంచాలని విజ్ఞతతో మోడ్రన్ ఆర్కిటెక్ అఫ్ హైదరాబాద్ ఏడవ అసఫ్ జాహి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో 1919లో మూసీ నది పక్కనే ఉన్న 16 ఎకరాల స్థలంలో ఇండో సార్సెనిక్ పద్ధతులతో విశాల మైదానంలో 64 గదులతో హిందూ ముస్లిం వాస్తుకళ కళానిలయమైన చదువుల తల్లిని ప్రారంభించారు.

ఆనాడే ఎనిమిది లక్షల రూపాయలతో నిర్మాణం జరిగినది. ఈ కళాశాలకు వాస్తు శిల్పిగా విన్సెంట్ హెచ్ రూపకల్పన చేశారు. తరువాత దాన్ని సిటీ హైస్కూల్‌గా, తదుపరి 1921లో ఇప్పుడు ఉన్నటువంటి ప్రాంతానికి తరలించడం జరిగింది. మదరసా ఈ ఫొఖానియ (పాఠశాల మరియు కళాశాల) దీనిలో ఇంటర్మీడియట్ 1921లో ఉర్దూ మీడియంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో 30 మంది విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది. తరువాత 1989 కాలంలో ఈ పాఠశాలను కాలేజీగా ఉన్నతీకరిస్తూ సిటీ కాలేజీగా నామకరణం చేయడం జరిగింది. 1956 కాలంలో ఇంటర్మీడియట్ కోర్సులను రద్దుచేసి పి.యుసి కోర్సులను ప్రారంభించారు. 1962 కాలంలో బియస్‌సి కోర్సు ఏర్పాటు చేసి ఈ కళాశాలను సిటీ సైన్స్ కళాశాలగా నామకరణం చేయడం జరిగింది. 1965లో ప్రభుత్వం పరిధిలోకి తీసుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో ఈ కళాశాలను నడపడం జరిగింది. తదుపరి కళాశాలను గవర్నమెంట్ సైన్స్ సిటీ కాలేజీగా నామకరణం చేశారు.

ప్రస్తుత ప్రభుత్వాలు అవలంభిస్తున్న కేజీ టు పీజీ ఉచిత విద్య అనేది నాడే మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బీజం వేశారు. ఈ కళాశాల నాడు ప్రాథమిక పాఠశాలలో మాధ్యమిక పాఠశాల, జూనియర్ కళాశాలగా, డీగ్రీ కళాశాలతో పాటు పీజీ కళాశాలలుగా సేవలు అందిస్తున్నది.

1967 కాలంలో బిఏ, బికాం విభాగాలతో ఈ కళాశాలను గవర్నమెంట్ సిటీ కాలేజీగా నామకరణం చేయడం జరిగింది. తదుపరి 1986లో బిఎస్‌సి, 1997లో ఇండస్ట్రియల్ మైక్రో బయాలజీ, ఒకేషనల్ కోర్సులు, 1998 లో బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్ సైన్స్, బిఏ టూరిజం, బిఎ ఆఫీస్ మేనేజ్మెంట్ వంటి వినూత్న కోర్సులను ఏర్పాటు చేయడం





జరిగింది. దీనితో పాటు 2000 సంవత్సరం నుండి పిజి విభాగాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ 60-60 సీట్లతో పీజీ విభాగం నడుస్తున్నది. మొత్తం 80 కోర్సులతో సేవలందిస్తున్నది.

ఈ కళాశాలను 2004-05 కాలంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా గుర్తించింది. భారత ప్రభుత్వం కళాశాలలు అందించే సేవలు, విద్యార్థుల ప్రతిభాపాటవాలు, టీచర్ల ప్రతిభాపాటవాలను ఆధారంగా చేసుకొని ఈ కళాశాలకు న్యాక్" ఏ" గ్రేడ్ ఇవ్వడం జరిగింది.

ప్రస్తుతం ఈ కళాశాలలో 4500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ రెండు విభాగాలు, ఎన్‌సిసి విభాగాలు ఉన్నాయి. ఈ కళాశాల భవనం ఎరుపు రంగుతో కలిగి ఉండి, నాలుగు వందల చెట్లతో చక్కని గార్డెనింగ్ అహ్లాదకర వాతావరణంలో విద్యార్థులను విజ్ఞానాన్ని పొందేందుకు ఆకర్షిస్తోంది.

**గ్రంథాలయం:** ఈ కళాశాలకు ప్రధానమైన బలం ఈ కళాశాల గ్రంథాలయం. ఈ గ్రంథాలయంలో 80 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. 70 జర్నల్స్ వివిధ విషయాలకు సంబంధించినవి. ముఖ్యంగా పోటీ పరిక్షలకు సంబంధించిన జర్నల్స్, సబ్జెక్టుకు సంబంధించిన జర్నల్స్, 15 రకాల దిన పత్రికలు హిందీ, అంగ్లము, తెలుగు, ఉర్దూ భాషలలో అందుబాటులో ఉన్నాయి. నిత్యం ఈ కళాశాలకు 200 పై చిలుకు విద్యార్థులు, 20 నుంచి 30 మంది కళాశాల అధ్యాపకులు ఈ గ్రంథాలయాన్ని ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు గ్రంథాలయం కోసమే కళాశాలకు విచ్చేస్తారు అంటే అతిశయోక్తి కాదు. వీరే గాక పి.జీ. మరియు పరిశోధక విద్యార్దులు ఈ గ్రంథాలయాన్ని పదుల సంఖ్యలో సందర్శిస్తారు. ఈ కళాశాలలోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయం లో ప్రత్యేక విభాగం కలదు.

ఉర్దూ భాష ఐదు వేల పుస్తకాలు, తెలుగు భాషకు సంబంధించిన పుస్తకాలు 20 వేలు, ఇంగ్లీషు 22 వేల పుస్తకాలు ఉన్నాయి. రామాయణం, మాహాభారతం, భగవద్గీత, ఖురాన్, బౌద్ధం వంటి ఆధ్యాత్మిక పుస్తకాలు, చరిత్ర పుస్తకాలు, రాజకీయ నాయకుల, సంఘ సంస్కర్తల జీవిత చరిత్రల పుస్తకాలు ఉన్నాయి.

ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, భూసార శాస్త్రము, మొక్కలు, నాచురల్ హిస్టరీ అఫ్ అనిమల్స్, 1908లో ప్రచురించబడ్డ సైన్స్ ఇన్ మోటర్ లైఫ్ లాంటి చాలా ఎక్కడా దొరకని విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇంగ్లీష్ భాషకు సంబంధించిన షేక్స్‌పియర్, డి కేన్స్, సార్ వాటర్ స్కాట్, లార్డ్ చార్లెస్ హాలిఫాక్స్ వంటి విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇవే గాక 40 విజ్ఞాన సర్వస్వాలు, డిక్షనరీలు, ఎన్‌సైక్లోపీడియా అఫ్ బ్రిటానికా, ఎన్‌సైక్లోపీడియా అమెరికానా, ఆర్ట్స్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, యాక్టింగ్, ఫిలిం మేకింగ్, వంటి విలువైన మరియు ఎక్కడ దొరకని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

ఈ గ్రంథాలయంలో ఒకేసారి రెండు వందల మంది కూర్చుని చదువుకోవడానికి వీలుగా చక్కటి రీడింగ్ రూమ్ ఉంది. రిఫరెన్సు, జర్నల్స్, కంప్యుటర్ లాబ్ వంటి విభాగాలు కలవు. నిత్యం విద్యార్థులతో కిటకిటలాడుతూ విద్యా సుగంధాలు వెదజల్లుతున్న ఈ గ్రంథాలయం తెలంగాణ విద్యా గ్రంథాలయాలలో ఎవరెస్ట్ లాంటిది. ఈ గ్రంథాలయం మొత్తం యు జి సి అనుబంధ సాఫ్ట్‌వేర్ ఇంఫ్లిబ్ నేట్ చే నడుపుతున్న "సోల్" చే ఆటోమేషన్ చేయబడింది.

ఇవే కాకుండా మారుతున్న కాలంతో పాటు విద్యార్థుల అవసరాలకనుగుణంగా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పుస్తకాలు, జర్నల్స్ (ఏన్ లిస్టు), డాటా బేస్‌లు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా 15 కంప్యూటర్లతో విద్యార్థులకు ఉచితంగా అంతర్జాల సేవలు అందిస్తున్నారు.

కాలంతో పోటీ పడి మరీ ఈ కళాశాల మారుతున్న కాలానుగుణంగా నూతన కోర్సులను అందిస్తున్నది. వాటిలో బీకాం రెగ్యులర్, కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ మ్యాథమెటిక్స్, బి.ఎస్సీ బోటనీ, జువాలజీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ. ఉపాధి అవకాశం కలిగించేటు వంటి కోర్సులు ట్రాన్స్‌లేషన్ స్టడీస్, ట్రావెల్ ఏజెన్సీ అండ్ టూరిజం ఆపరేషన్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, క్వాలిటీ కంట్రోల్ అండ్ మెడికల్ ల్యాబ్ టెక్నిక్స్, ఇన్సూరెన్స్ అడ్వర్టైజింగ్ అండ్ సేల్స్ ప్రమోషన్, డెస్క్‌టాప్ పబ్లిషింగ్, ఇన్సూరెన్స్, అకౌంటింగ్ ప్యాకేజెస్, వెబ్ టెక్నాలజీస్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి నూతన కోర్సులు అందిస్తూ నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్యను పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందిస్తూ కార్పోరేట్ విద్యా సంస్థలకు సవాల్ విసురుతోంది ఈ కళాశాల.

ఈ కళాశాల భవనాన్ని గ్రేడ్-2 హెరిటేజ్ బిల్డింగుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కళాశాల గ్రంథాలయాన్ని పరిశోధన కేంద్ర గ్రంథాలయంగా మార్చితే భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడుతుంది. ఈ విజ్ఞాన కోవెల వయసు పెరిగిపోతున్నా నిత్యం విజ్ఞాన కుసుమాలను ఈ సమాజానికి వెదజల్లుతూనే ఉన్నది. ఈ కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి కళాశాలల కమీషనర్ నవిన్ మిట్టల్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి.




# శత వసంతాల తీవి

# సిటీ కళాశాల

ఎంతోమంది మేధావులను ఈ దేశానికి అందించిన విద్యా నిలయం, భాగ్యనగర కీర్తికిరీటంలో కలికితురాయి హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న నిత్య విజ్ఞాన సరోవరం, చైతన్య దీపిక, అనేక సాంఘిక, భాషా ఉద్యమాలకు, తెలంగాణ ఉద్యమానికి జీవ గర్ర నూరు వసంతాల ప్రభుత్వ సిటీ కళాశాల.

ఒకప్పటి నిజాంల కాలంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు విద్య, ముఖ్యంగా ఉన్నత విద్య చదువుకోవాలంటే విదేశాలకు వెళ్లవలసి వచ్చేది. విద్య అనేది నాడు ఉన్నతులకు మాత్రమే అందుబాటులో ఉన్న సందర్భంలో దానిని పేద, మధ్యతరగతి ప్రజానీకానికి అందించాలనే తపనతో ఆరవ అసఫ్‌జాహి నిజాం మహబూబ్ అలీ ఖాన్ హైదరాబాద్ నగరంలో ఈ విద్యా నిలయాన్ని ఏర్పాటు చేశారు. మొట్టమొదటి సిటీ పాఠశాలను 1865లో మదరసా దారుల్ ఉల్ ఉలూమ్‌ను స్థాపించారు. దానిని నాటి అధికార భాష ఉర్దూ మాధ్యమంలో ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదులోనే తొట్టతొలి పాఠశాలగా అది పేరుగాంచింది.

మరొక విషయం ఏమంటే మూసీ నది ఒడ్డున నాటి ప్రజలకు చక్కటి వైద్యం కోసం ఉస్మానియా దవాఖాన, న్యాయం (హైకోర్టు), చక్కటి విద్య కోసం సిటీ కళాశాల పురానాపూల్ నయాపూల్ మధ్యన ఏర్పాటు చేశారు. మోడ్రన్ ఆర్కిటెక్ట్ ఆఫ్ హైదరాబాద్ ఏడవ అసఫ్ జాహి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో 1919 లో మూసీ నది పక్కనే ఉన్న 16 ఎకరాల స్థలంలో ఇండో సార్సెనిక్ పద్ధతులతో విశాల మైదానంలో 64 గదులతో హిందూ ముస్లిం వాస్తుకళ కళా నిలయమైన చదువుల తల్లిని ప్రారంభించారు.

దాని తర్వాత ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ దానిని సిటీ పాఠశాలగా మార్చారు. నేడు చెబుతున్నటువంటి కేజీ నుంచి పీజీ విద్య నిజాం కాలంలోనే ఈ సిటీ కళాశాల హైదరాబాద్ రాజ్య ప్రజల కు అందించేది. ఈ విద్యాలయం పాఠశాల, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, విద్యను అందిస్తున్నది. 1915 నుండి 1920 ల కాలంలో ఈ భవనాన్ని నిర్మించారు. సిటీ ఇంప్రూవ్మెంట్ బోర్డు అనే శాఖ నిధుల నుండి ఈ కళాశాల ను నిర్మించడం జరిగింది.

విశేషమేమంటే ఈ కళాశాల ఎటుచూసినా ఒకే విధంగా కనబడుతుంది. ఇండో ఇటాలియన్ సార్సెనిక్ సాంకేతిక పద్ధతిని ఉపయోగించి రాయి, లైమ్ తో ఈ భవనాన్ని నిర్మించారు. 1929వ సంవత్సరంలో ఈ పాఠశాలను సిటీ కళాశాలగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలగా మార్చారు. 16 ఎకరాల స్థలంలో విన్సెంట్ హెచ్ సహాయ సహకారాలతో 64 గదులతో, మూడు అంతస్తుల ఈ భవనాన్ని సాంకేతిక నిపుణుడైన నవాబ్ ఖాన్ బహదూర్ మీర్జా అక్బర్ బేగ్ దీనిని సుందరంగా తీర్చిదిద్దారు.

ఇందులో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ విభాగాన్ని 1962లో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు ఈ కళాశాల పేరును సిటీ సైన్స్ కళాశాలగా మార్చారు. 1965వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1967 వ సంవత్సరంలో బిఏ, బీకాం కోర్సులను ప్రారంభించారు.

అదేవిధంగా ఈ కళాశాల డిగ్రీ కోర్సులు నుండి పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల వరకు కూడా అందిస్తున్నది. మాస్టర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రాం అయినటువంటి బయోటెక్నాలజీ, మ్యాథమాటిక్స్ 2001, 2003 సంవత్సరాల్లో ప్రారంభించారు. వీటితో పాటు ఫిజిక్స్ కామర్స్, ఇంగ్లీష్ విభాగాలు ఏర్పాటు చేసారు.

**గ్రంథాలయం:** మానవ జాతి సమిష్టి సంపద జ్ఞానమును నిక్షిప్తం చేసినవి గ్రంథాలయాలు. ఆధునిక చరిత్రలో జరిగిన ప్రతి సామాజిక, సంస్కరణ ఉద్యమాలకు, నూతన అన్వేషణలకు ఊపిరి పోసినవి, మేధో మథన, కార్యాచరణ కేంద్రాలుగా విలసిల్లినవి గ్రంథాలయాలు. ఈ కళాశాల గ్రంథాలయ విశేషం ఇక్కడ ఒకేసారి 200 మంది విద్యార్థులు కూర్చుని చదువుకోవటానికి చక్కటి రీడింగ్ హాల్ సౌకర్యం, ఇంటర్నెట్ సౌకర్యం ఉండడం. తెలుగు, ఇంగ్లీష్, హిందీ కి చెందిన 50 రకాల జర్నల్స్, 20 దిన పత్రికలు ఇక్కడ ఉంటాయి. అతి విలువైన, అరుదైన పుస్తకాలు, పోటీ పరీక్షల విభాగం, దాదాపు ఒక లక్ష (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, సంస్కృత) పుస్తకాలు తెలుగు భాష, సైన్సు, సోషల్ సైన్స్, మానవీయ శాస్త్రాలు, లాంగ్వేజ్, జర్నలిజం, టూరిజం, జాతీయ అంతర్జాతీయ పుస్తకాలు, బయోగ్రఫీలు, ఎన్సైక్లోపీడియా, డిక్షనరీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఈ గ్రంథాలయం నిత్యం దేదీప్యమానంగా విద్యార్థుల సందడితో విజ్ఞానాన్ని విద్యార్థులకు అందజేస్తుంది. గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేయడం జరిగింది. నిత్యం ఈ గ్రంథాలయానికి వందలమంది విద్యార్థులు,అధ్యాపకులు విచ్చేస్తుంటారు.

**ఆటస్థలం:** ఈ కళాశాలలో చక్కటి క్రికెట్ మైదానం, ఫుట్ బాల్ మైదానం, ఇండోర్ స్టేడియం ఉన్నాయి. వివిధ రకాల ఆటలకు ఇది నిలయం.

**ఆడిటోరియం (గ్రేటక్ హాల్):** ఈ ఆడిటోరియం అనేక విద్యావిషయక చర్చలకు, సభలకు సమావేశాలకు నిలయం ఈ ప్రాంగణంలో దాదాపు 500 మంది విద్యార్థులు కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించవచ్చు. ఆచార్య జయశంకర్ అర్థశాస్త్రం విభాగం అధిపతిగా ఇక్కడ సేవలందించారు, మగ్దూం మొయినుద్దీన్ కళాశాలకు అసామాన్యమైన సేవలందించారు. కవి యాకుబ్, సి వి నారాయణ, ఎక్కా యాదగిరి వంటి ఎందరో దిగ్గజ ఉపాధ్యాయులు ఈ విద్యాలయంలో సేవలందించారు. ఈ కళాశాల బిడ్డలెందరో ఉన్నత స్థానాలు అలంకరించారు. వారిలో, అలీ యావర్ జంగ్, యస్. రొద్రి, సి. మల్లారెడ్డి, మాజీ కేంద్ర మంత్రివర్యులు శివరాజ్ పాటిల్, వీరేంద్ర పాటిల్, పి. శివశంకర్, యస్. బి. చవాన్, మర్రి చెన్నారెడ్డి, పటోళ్ల గోవర్ధన్ రెడ్డి నల్లు ఇంద్రసేనారెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, సయ్యద్ అబ్దుల్ రహీమ్, అర్షద్ అయూబ్ క్రికెట్ ఆటగాడు, పాశం యాదగిరి, సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, జీకే భారవి, అశం అలీ ఖాన్, యస్ వి సత్యనారాయణ వంటి దిగ్గజాలు ఈ విజ్ఞానకోవెల కుసుమాలే...

1980లో అప్పటి గవర్నమెంట్ ఈ కళాశాల స్థలంలో కులీకుతుబ్షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి ఇవ్వడం జరిగింది ఆ స్థలంలో స్టేడియం, షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ భవనాన్ని హెరిటేజ్ భవనంగా గుర్తించింది. చరిత్ర వారసత్వ సంపద కలిగిన ఈ కళాశాలను ఆధునీకరించాల్సిన అవసరమున్నది.

డాక్టర్. రవికుమార్ చేగొని